తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
28.03.2024
పేజీలు : 08

# బీఆర్ఎస్ వల్లే సాగునీటి సమస్య

**దీనికి ఆ పార్టీ నాయకులదే నైతిక బాధ్యత**
**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**జగిత్యాల ప్రతినిధి(జనంసాక్షి):**రబీ సాగునీటి సమస్యకు టిఆర్ఎస్ నాయకులు నైతిక బాధ్యత వహించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ..రబీ సాగు నీటి సమస్యల పై బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడడం విస్మయం కలుగుతుందన్నారు అక్టోబర్ లో ప్రణాళికలు రూపొందించకుండ ఎస్ ఆర్ ఎస్ పీ నీటి నీ తరలించడం తో సాగు నీటి సమస్య తలెత్తిందన్నారు ఎస్ ఆర్ ఎస్ పి నుండి 10 టీఎంసీ ల నీరు తరలించడంతో తలెత్తిందన్నారు సాగు నీటి సమస్య కు నైతికంగా బీ ఆర్ ఎస్ నాయకులు బాధ్యత వహించాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంపంటలు తడి ఆరిపోకుండా, చివరి వరకు పంటలను కాపాడాలని ప్రభుత్వం ప్రణాళిక బద్దంగా నీరు విడుదల చేస్తోందన్నారు పంట భీమా పథకానికి నిధులు చెల్లించలేక పథకాన్ని ఎత్తివేశారన్నారు పదేళ్ల నుండి ఎప్పుడైనా పంట నష్ట పరిహారం చెల్లించారా అని హరీష్ రావు ను ప్రశ్నించారు.ఐదేళ్లు గడిచిన రుణ మాఫీ చేయలేదు మీరు కూడా మాట్లాడుతారా అని హరీష్ రావు పై ఆగ్రహం వ్యక్తం చేశారు.రుణాలకు సంభందించి నోటీసులు ఇస్తున్నారని, వాస్తవాలను వక్రీకరిస్తున్నారు .రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు.పంట



రుణాలకు సంబంధించి రైతుల పై ఎటువంటి చర్యలు చేపట్టవద్దు అని, రైతులు చెల్లించవలసిన రుణాలకు ప్రభుత్వం పుచికతుగా ఉంటు, రుణాలు మంజూరు చేసేలా చర్యలు చేపడుతామన్నారు రైతుల పంట రుణాలకు ప్రభుత్వమే బాధ్యత వహిస్తదన్నారు.ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు కాంగ్రెస్ రైతు సంక్షేమ ప్రభుత్వం రైతులు పంట రుణాల చెల్లింపుల పై రైతులు ఆందోళన చెందవద్దన్నారు పంట నష్టం పరిహారం చెల్లించేలా అంచనాలు రూపొందించి, చర్యలు చేపడుతున్నామన్నారు ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని పంటల బీమా పథకం అమల్లోకి తీసుకురావడంతో పాటు, రైతులు చెలించాల్సిన ప్రీమియం సైతం రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు పంట నష్ట పోయిన రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం అందిస్తామన్నారు .నిజామాబాద్ బీ అర్ ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి కి చక్కెర ఫ్యాక్టరీ ఎప్పుడు ప్రారంభించారో కూడా తెలియకపోతే ఎలా ఎద్దేవా చేశారు మెట్ పల్లి చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీఅన్నారు చక్కెర ఫ్యాక్టరీ అమ్మకానికి 51 శాతం పెట్టింది టీడీపీ, బిజెపి మిత్ర పక్షమన్నారు.చక్కెర ఫ్యాక్టరీ నీ బిజెపి ఎం పి గోకరాజు గంగరాజు కొనుగోలు. చేశారన్నారు ఎంపిగా కవిత ఉన్నప్పుడు చక్కెర కర్మాగారం పూర్తిగా ముతబడిందన్నారు ప్రతి శాసన సభ సమావేశంలో చక్కెర కర్మాగారం పునః ప్రారంభించాలని తాను చర్చ లేవనెత్తిన అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పునరుద్ఘాటించారు. బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి శాసన సభ్యుడిగా ఉన్న కాలం లో సారంగాపుర్ చక్కెర కర్మాగారం ముతబడింది అని గుర్తు చేశారు.ఎవరు ఎవరి చెవిలో పువ్వులు పెడుతున్నారో, రైతులు ఏ పార్టీ ఎం చేసింది అన్ని గమనిస్తున్నారన్నారు ఎమ్మెల్సీ గా చక్కెర కర్మాగారం పునః ప్రారంభించాలని శ్రీధర్ బాబు చైర్మన్ గా కమిటీ వేసినమన్నారు కేంద్రంలో బీజేపీ పాలన ఉన్నప్పటికీ ఐదేళ్ల లో ఎమీ చేయని అరవింద్ మరో సారి ఎన్నికల్లో ఓటు వేయాలని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు చక్కెర ఫ్యాక్టరీ పునః ప్రారంభం చేయించే బాధ్యత నాది అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.రాహుల్ గాంధీ జగిత్యాల పర్యటన సందర్భంగా ఆయన ప్రసంగం రైతుల సంక్షేమం పై కాంగ్రెస్ చేపట్టే చర్యలు తాను తర్జుమా చేశానని గుర్తు చేశారు.రైతు బిడ్డగా రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నామన్నారు రైతుల సంక్షేమం కోసం చర్యలు చేపడుతామని, చక్కెర కర్మాగారం పునః ప్రారంభం.. మద్దతు ధర కల్పన..కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని భరోసానిచ్చారు.ఈ సమావేశం లో మున్సిపల్ చైర్ పర్సన్ అడవాల జ్యోతి లక్ష్మణ్ నాయకులు బండ శంకర్ పాల్గొన్నారు



# నేడు దేవదేవుడి కల్యాణం

**శివ కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తిరాజన్న ఆలయం ముస్తాబు**



**రాజన్నసిరిసిల్ల జిల్లా ప్రతినిధి,వేములవాడ (జనంసాక్షి):** తెలంగాణలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రమైన వేములవాడశ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో శివ కళ్యాణ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బుదవారం నుండి ఐదు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి. ఆలయం లోని స్వామి వారి కళ్యాణ మండపం లో ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమశంకర శర్మ నేతృత్వంలో అర్చకులు స్వస్తి పుణ్యహవాచనంతో ఉత్సవాలు వేదమంత్రాలతో ప్రారంభమయ్యాయి పంచగవ్య మిశ్రణము, దీక్షాధారణ ము, ఋత్విక్ వరణము, మంటప ప్రతిష్ట, గౌరి ప్రతిష్ట, నవగ్రహ ప్రతిష్ట, అంకురార్పణ, వాస్తు హోమం, అగ్ని ప్రతిష్టతో పాటు శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకంతో పాటు వేదపారాయణములు, పరివార దేవతార్చనలు నిర్వహించారు. గురువారం అభిజిత్ లగ్న సుముహూ ర్తమున శ్రీ స్వామివారి శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారల దివ్య కళ్యా ణ మహోత్సవం అత్యంత వైభవంగా జరు గనుంది. గురువారం జరిగే శివ కళ్యాణాన్ని తిలకించేందుకు చైర్మన్ చాంబర్ ముందు ప్రత్యేకంగా కళ్యాణ మంటపం ఏర్పాటు చేశారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుం డా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని రంగురంగుల పూలతో అలంకరించారు. గోపురాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.



# పిఎఫ్ తో ఉద్యోగులకు భద్రత

**హుజూరాబాద్(జనంసాక్షి):**ఏ రంగంలో పనిచేసే ఉద్యోగులైనా సరే పిఎఫ్ చెల్లిస్తే ఉద్యోగులకు భద్రత ఉంటుందని ఈపీఎఫ్ నోడల్ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం హుజరాబాద్ లోని పరకాల క్రాస్ వద్ద కల నాగార్జున డైరీ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పిఎఫ్ చెల్లించడం వల్ల ఒక ఉద్యోగి పిఎఫ్ ఎంత చెల్లిస్తారో సంస్థ కూడా తిరిగి అంతే చెల్లిస్తుందని దీనివల్ల ఉద్యోగికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వరుసగా పది సంవత్సరాలు పీఎఫ్ చెల్లిస్తే వారికి భవిష్యత్తులో పెన్షన్ కూడా వస్తుందని అన్నారు. పిఎఫ్ చెల్లిస్తున్న ఉద్యోగికి అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగి మరణించిన లేక సాధారణంగా మరణించిన రెండు లక్షల నుంచి 7 లక్షల 50వేల వరకు బీమా కూడా ఉంటుందన్నారు. పిఎఫ్ చెల్లింపుదారులకు లోన్స్ సౌకర్యం కూడా ఉంటుందని, మూడు సంవత్సరాలు వరుసగా చెల్లిస్తే చాలా ఉపయోగాలు ఉంటాయని ఆయన అన్నారు. అనంతరం నాగార్జున డైరీ లోని ఉద్యోగులు పిఎఫ్ చెల్లించడానికి అంగీకరించడంతో వారికి తోడ్పాటును అందిస్తూ నాగార్జున డైరీ చైర్మన్ పుల్లూరి ప్రభాకర్ రావు తో పాటు డైరెక్టర్ గణేష్ రావు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పిఎఫ్ సిబ్బంది శ్రీనివాస్ శ్రీకాంత్, నాగార్జున డైరీ ఏజీఎం ఆకునూరి సుధాకర్ తో పాటు డైరీ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులను బెదిరించడం సరికాదు

**బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి**
**టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీతో కలిసి సిపి,**
**అదనపు సిపి లకు ఫిర్యాదు.**

**ఆర్మూర్(జనంసాక్షి):**ఆర్మూర్ లోని ముగ్గురు జర్నలిస్టులను అసభ్య పదాజాలంతో దూషించి, చంపుతానని బెదిరించిన జగిత్యాల సిసిఎస్ ఎస్సై రవీందర్ శెట్టి పై కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ సిపి కల్మేశ్వర్ తో పాటు అదనపు సిపి కోటేశ్వ రరావుకు టియుడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, జిల్లా కోశాధికారి ప్రసాద్, రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు ప్రమోద్, గోవింద్ రాజు, నిజా మాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శేఖర్, ఆర్మూర్ జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు. ఆర్మూర్ జర్నలి స్టులు జగిత్యాల ఎస్సై పై ఫిర్యాదు చేయడానికి బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయానికి తరలి వెళ్లారు. ఆర్మూర్ పట్ట ణంలోని ఎమ్మార్ గార్డెన్ వెనకాల చందూరి పద్మావతి అనుమతికి విరుద్ధంగా నిర్మిస్తున్న భవన నిర్మాణాన్ని ముగ్గురు జర్నలిస్టులు పరిశీ లించి, వివరణ అడగడానికి వెళ్లగా ఇంటి నిర్మా ణదారులు దురుసుగా ప్రవర్తించారని పేర్కొ న్నారు. అనుమతికి విరుద్ధంగా నిర్మించిన భవ నం గురించి మున్సిపల్ కమిషనర్ రాజుకు ఫిర్యాదు చేయగా ఆయన పరిశీలించి వాస్తవ మ ని తెలుసుకొని నోటీసులు జారీ చేశారన్నారు. ఈ విషయాన్ని తెలుసుకొని జగిత్యాల సిసిఎస్



ఎస్సై రవీందర్ శెట్టి బూతు మాటలు తిట్టి దూ షించాడని వివరించారు. అంతేకాకుండా జర్నలి స్టులను కాల్చిపడేస్తాను అని తీవ్రంగా బెదిరించా డన్నారు. ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఎస్ఐ పై కేసు నమోదు చేయడం లేదని, ఇరువర్గాలపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేస్తూ ఎస్సైని ఈ కేసు నుంచి తప్పించే ప్రయ త్నం చేస్తున్నారని సిపికి, అదనపు సిపికి వివరిం చారు. ఈ విషయంలో నిష్పక్షపాతంగా విచారణ జరిపి జర్నలిస్టులను తీవ్రంగా దూషించి, చంపు తానని బెదిరించిన జగిత్యాల ఎస్ఐ రవీందర్ శెట్టిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని జర్నలి స్టులు కోరారు. ఇందులో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు రామకృష్ణ, టీయూ డబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు పార్థెం సంజీవ్, జిల్లా సంయుక్త కార్యదర్శి అజీమ్, ఆర్మూర్ జర్నలిస్టులు నరేందర్, గోలి పురుషోత్తం, గణేష్ గౌడ్, మురళి, చరణ్ గౌడ్, శ్రావణ్, మహిపాల్, రాజేందర్, ప్రసాద్, మ్యాకల దినేష్, బారడ్ గణేష్, పింజ సుదర్శన్, మహేష్, సాయి తదితరులు ఉన్నారు.

# నలుగురు బైక్ దొంగల అరెస్ట్

నాలుగు బైక్ లు స్వాధీన పరుచుకున్న పోలీసులు.

కరీంనగర్ బ్యూరో మార్చి 27 (జనం సాక్షి) :విజయవాడ కృష్ణలంక కు చెందిన బొజ్జ మనోజ్ కుమార్ ప్రస్తుతం కరీంనగర్ లోని నగునూర్ లో నివాసముంటు వెల్డింగ్ షాప్ లో పనిచేస్తున్నాడు. అతని స్నేహితులైన హైదరాబాద్ బోయినపల్లికి కి చెందిన బందెల సుమిత్ , విజయవాడకు చెందిన యెల్ల సత్య ఆంజనేయులు తో పాటు ఒక మైనర్ బాలుడు జల్సాలకు అలవాటుపడి చేసే పని ద్వారా పొందే డబ్బు సరిపోదని భావించి బృందంగా ఏర్పడి కరీంనగర్ లోని పలు ప్రాంతాల్లో నాలుగు బైక్ లను వివరాలుదొంగతనం చేసి వాటిల్లో ఒకటి హైదరాబాద్ కి తరలించారు. మిగిలిన వాటిని కూడా అక్కడే విక్రయించి డబ్బును పొందాలని ప్రయత్నించిన నలుగురు దొంగలను కరీంనగర్ రూరల్ పోలీసులు , టాస్క్ ఫోర్స్ పోలీసులు సమన్వయంగా పట్టుకున్నారు. పట్టుబడ్డ నలుగురు పై కరీంనగర్ లోని రూరల్ , కొత్తపల్లి , ఎల్ ఎం డి పోలీస్ స్టేషన్ ల యందు నలుగురు పై ఐపీసీ 379 సెక్షన్ల కింద పలు కేసులు నమోదు చేసారు. ఈ కార్యక్రమం లో కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ తో పాటుగా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రవీందర్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆలయంలో వడ్లను గోటితో ఒలిచే కార్యక్రమం



**గోదావరిఖని, మార్చి 27, (జనం సాక్షి):**సింగరేణి ఆర్జీ-1 అధికారుల నివాసం బంగ్లోస్ ఏరియా దుర్గామాత ఆలయంలో ఆర్జీ-1 లేడిస్ క్లబ్ అధ్వర్యంలో భద్రాచలం శ్రీసీతా రామ చంద్రస్వామి దేవసానంలో జరిగే శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవానికి వడ్లను గోటితో ఒలిచి తలంబ్రాల బియ్యం కార్యక్రమాన్ని ఆర్జీ-1 లేడిస్ క్లబ్ అధ్యక్షురాలు చింతల లక్ష్మి- శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా చింతల లక్ష్మీ మాట్లాడుతూ భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి దేవస్థానంలో జరిగే శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవ వేడు కలకు అందరు కలిసి సామూహికంగా శ్రీరామానామం జపిస్తూ వడ్లను గోటితో ఒలిచి తలం బ్రాల బియ్యంగా మార్చి పంపించడం ఎంతో అదృష్టం అని తెలిపారు. వడ్లను ఒలిచిన అనం తరం వాటిని శ్రీరామనామం ఆకృతి వచ్చునట్లు పేర్చి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో లేడిస్ క్లబ్ సెక్రటరీ చిలుక లక్ష్మి, సభ్యులు మాలతి, నిర్మల, సుధా, స్వరూప, నీరజ, రోజా, బీనా, సుజాత, సావిత్రి, రమ, లలిత, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బూటకపు మాటలు నమ్మొద్దు జడ్పిటిసి



**ముస్తాబాద్ మార్చి 27 ( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి గుండం నరసయ్య మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ సర్కార్ చేసిన అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి దానివల్ల వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మనుగడ ఉండదేమో అని కాంగ్రెస్ ప్రభుత్వంపై పంట నష్టపరిహారం ఇవ్వట్లేదు అంటూ విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఏరియల్ వ్యూ అంటూ హెలికాప్టర్ లో తిరగడం తప్ప రైతులకు నష్టపరిహారం అందించిన పాపాన పోలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పంటలు వడగళ్ల వానకు నష్టపోయాయి అని తెలియగానే సీఎం రేవంత్ రెడ్డి గారు వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చి వెంటనే ఎంత మేరకు పంట నష్టపోయిందో సర్వే చేపించారు ఎకరానికి పదివేల రూపాయల నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు అన్నారు ఇచ్చిన మాట ప్రకారం నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందజేస్తాము అన్నారు మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తుంది మా ప్రభుత్వం అన్నారుప్రజలారా దయచేసి బీఆర్ఎస్ బూటకపు మాటలను బిజెపి మత చిచ్చు మాటలను నమ్మకండి 100 రోజుల ప్రజాపాలనను చూసిన మీ విలువైన ఓటును వినియోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్. కార్యదర్శి కొండం రాజి రెడ్డి . పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు. మిర్యాల కారి శ్రీనివాస్. బీసీ సెల్ అధ్యక్షులు తలారి నర్సింలు. శీల ప్రశాంత్ .యూత్ కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు రంజాన్. నరేష్ తాళ్ళ విజయ్ రెడ్డి. సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఎదునూరి భానుచందర్. చీకోడు మోర్రయిపల్లె గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్ .కుమార్. సీనియర్ నాయకులు వెల్ముల రాంరెడ్డి. ఉచ్చిడి బాల్ రెడ్డి. రాగం కుమార్ . మదను .అనిల్ .కరుణాకర్ . ఏనుగువేణు రావు. శ్రీనివాస్ గౌడ్. సత్యం గౌడ్ .తదితరులు పాల్గొన్నారు

## 50 కిలోల బియ్యం వితరణ చేసిన కాంగ్రెస్ నాయకుడు దీటి నర్సింలు



**ముస్తాబాద్ మార్చి 27 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన చింతోజు బ్రహ్మాచారి అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దీటినర్సింలు. మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు.సహాయం అందించిన దీటి నర్సింలు కు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతవుజి బాలయ్య. ముక్క నర్సింలు, మచ్చకొ ండయ్య, యాగాలమల్లేశం, నర్సయ్య, మల్యాల దేవయ్య, సుంచుశంకర్, లింగయ్య, జి ల్లాల ఉపేందర్, నాంపల్లి పాల్గొన్నారు.

# గ్రామానికి అండగా విగ్రహ ప్రతిష్టాపనలు

### గ్రామ దేవతలకు నిలయాలు పల్లెలు
### పలు దేవాలయాల ఉత్సవాల్లో పాల్గొన్న
### హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు



**వీణవంక మార్చ్ 27 (జనం సాక్షి)**వీణవంక మండలంలోని చల్లూరు. మామిడాలపల్లి గ్రామాల్లోని పలుదేవాలయ ఉత్సవాల్లో హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇం చార్జ వోడితల ప్రణవ్ బాబు పాల్గొని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు చల్లూరు గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలోవార్షిక. బ్రహ్మోత్సవాలలో చివరి రోజు భాగంగాపాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆయా గ్రామాల దేవాలయ కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికారు అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రాల మధ్య హారతి సమర్పిస్తూ బ్రాహ్మణ ఆశీర్వచనాలు అందజేశారు. రథోత్సవం సందర్భంగా రథంపై టెంకాయ కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం అదే గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు పాల్గొని. మాడెలయ్య దేవాలయంలో టెంకాయ కొట్టి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మామిడాలపల్లి గ్రామంలో నూతనంగా ప్రతిక్షేపించనున్న శ్రీ రాజా రాజేశ్వర దేవాలయంలో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. వేద పండితులు బ్రాహ్మణులు మంత్రోత్సవ మధ్య దేవతల ఆశీర్వాదములు అందజేస్తూ, అక్షింతలు వేస్తూ దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ. అనంతరంప్రణవ్ బాబు కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. టెంకాయ కొట్టి స్వామివారి తీర్థ ప్రసాదాల స్వీకరించారు. వోడితల ప్రణవ్ బాబు వెంట కాంగ్రెస్ నాయకులు మామిడాలపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల లావణ్య - రవీందర్ రెడ్డిల ఆధ్వర్యంలో మహా అన్నదాన తీర్థ ప్రసాదాలను ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలు ఆనందంగా స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చింతల శ్యాంసుందర్ రెడ్డి. ఎండి. సాహెబ్ హుస్సేన్. నల్ల కొండల్ రెడ్డి. పంజాల అనూష సతీష్. చదువు జైపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మామిడాల పల్లి గ్రామ ఎంపిటిసి మూల రజిత- పుల్లారెడ్డి. మాజీ సర్పంచ్ బండ సుజాత కిషన్ రెడ్డి. విశ్వకర్మ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ ఊదారపు నరసింహ చారి. శ్రీరామోజు చంద్రమౌళి మాజీ సర్పంచ్ బండ సుజాత- కిషన్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి మాదాడి శ్రీదేవి. తాళ్ల పెల్లి తిరుమలేష్. కనకం వెంకటస్వామి. నరసింహారెడ్డి. నల్లకొండల్‌రెడ్డి. సత్యనారాయణ. కర్రరాంగోపాల్ రెడ్డి. యూత్ నాయకులు. ఎండి సజ్జాద్, ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు. గ్రామ ప్రజలు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి క్వార్టర్ల కూల్చివేత నిర్ణయం విరమించుకోవాలి

### రోడ్డు వెడల్పు పేరుతో క్వార్టర్ల కబ్జాకు యత్నం
### ట్రేడ్ యూనియన్ నాయకుల ఆగ్రహం




**గోదావరిఖని, మార్చి 27, (జనంసాక్షి):**పట్టణ కేంద్రంలో గత వారం రోజులుగా పాలకులు..అధికార యంత్రాంగం రోడ్డు వెడల్పు.. అభివృద్ధి పనుల పేరుతో సామాజిక విధ్వం సానికి పాల్పడుతుందని ట్రేడ్ యూనియన్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తుమ్మల రాజారెడ్డి (సీఐటీయూ), ఆకుల హరిణ్ (బీఎంఎస్), జక్కుల నారాయణ (హెచ్ఎంఎస్), తోట వేణు (హెచ్ఎంఎస్), ఐ.కృష్ణ (ఇఫ్టూ), ఇ.నరేష్ (ఇఫ్టూ) మాట్లాడారు. 72 సింగరేణి క్వార్టర్ల తొలగింపునకు నోటీసులు అందుకున్న బాధిత సింగరేణి కుటుంబ సభ్యులతో సమక్షంలో పలు కార్మిక సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు .రోడ్డు వెడల్పునకు పట్టణాభివృద్ధికి సహకరిస్తామని,కానీ జన నివాస ప్రాంతాలైన సింగరేణి క్వార్టర్లను తొలగించాలనే దుర్చర్యలను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదన్నారు. ఎలాంటి అధికారిక ఉత్తర్వులు,సర్క్యూలర్లు లేకుండా చట్ట విరుద్ధంగా కూల్చివేస్తామని నోటీసులు ఇవ్వడం ఆక్షేపనీయమన్నారు .తక్షణమే సింగరేణి ఆర్జీ-1 జీఎం 72 క్వార్టర్ల తొలగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకుని కార్మిక హక్కులను, ప్రయోజనాలను రక్షించాలని సూచించారు. సింగరేణి ఆర్జీ-1 జీఎం కనీసం కార్మికున్ని సంప్రదించకుండా ఏకపక్షంగా ఇళ్లు ఖాళీ చేయమని ,పదేళ్లుగా ఖాళీ వుంటూ పాడుపడిన క్వార్టర్‌లను అలాట్మెంట్ నిర్ణయించడం సరైందికాదన్నారు. తక్షణమే క్వార్టర్ల కూల్చివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘ నాయకులు హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో నంబయ్య, రామస్వామి, దేవయ్య, జెర్సన్ రాజు, మాజీ కార్పొరేటర్ తోట అనసూర్య, కనకమ్మ, సరిత తదితరులు ఉన్నారు.

## ప్యాక్స్ వైస్ చైర్మన్ మెరుగు రాజేశం గౌడ్ కుమారుడు వివాహానికి హాజరైన కొండూరి రవీందర్



**ముస్తాబాద్ మార్చి 27 ( జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రా మానికి చెందిన పో తు గల్ ప్యాక్స్ వైస్ చైర్మన్ మెరుగు రాజేశం గౌడ్ కుమారుడు. వివాహం ఈరోజు సిదిపేట తాడురి బాలగౌడ్ గార్డెన్ లో వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన. టేస్కాబ్ చైర్మన్ కొం డూరు రవీందర్ రావు వారితో పాటు అంకని రం జిత్,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ శ్రీనివాస్ అశోక్,నుతన వధూవరులను ఆశీర్వదించారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వివిధ పార్టీల నాయకులు



**ముస్తాబాద్ మార్చి 27 ( జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామా నికి చెందిన పోతుగల్ ప్యాక్స్ వైస్ చైర్మన్ మెరుగు రాజేశం గౌడ్ కుమారుడు .వివాహం సిద్దిపేట తాడురి బాలగౌడ్ గార్డెన్ లో వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు పోతుగల్ సింగిల్విండో చైర్మన్ తన్నీరు బాపురావు. సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి. మాజీ సర్పంచి దమ్మ రవీందర్ రెడ్డి. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు. మాజీ జెడ్పిటిసి మెరుగు యాదగిరి గౌడ్. రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంత గౌడ్ వారితో ముస్తాబాద్ ప్రెస్ మిత్రులు పాటు మెరుగు పార్టీ సోషల్ మీడియా వారియర్ పరిదిపేట వెంకటేష్,మినప సుమన్నుతన వధూవరులను ఆశీర్వదించారు

# మాతృ మరణాల నివారణకు పటిష్ట చర్యలు

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

## గర్భిణీ స్త్రీలకు వంద శాతం ఏ.ఎన్.సి చెకప్ మూడు స్టేజీ లలో నిర్వహించాలి



**పెద్దపల్లి,మార్చి 27(జనంసాక్షి) :** మాతృ మరణాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో 2023 సంవత్సరంలో మరణించిన మాతృమూర్తుల పై వైద్యాధికారులతో సమీక్షించారు. 2023 సంవత్సరంలో పెద్దపల్లి జిల్లాలో 6 మంది మాతృమూర్తులు మరణించడం జరిగిందని, దీనికి గల కారణాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి జిల్లాలో మాతా, శిశు సంరక్షణ ఆసుపత్రి, రామగుండంలో వైద్య కళాశాల, వైద్య రంగంలో ప్రభుత్వ పరంగా నూతన వైద్యుల నియామకం, సౌకర్యాలు కల్పన చేసినప్పటికీ 6 గురు మహిళలు చని పోవడానికి గల కారణాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగిన పొరపాట్లు, భవిష్యత్తులో ఇలాంటి తప్పిదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అదనపు కలెక్టర్ తగు ఆదేశాలు జారీ చేశారు.జిల్లా వ్యాప్తంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, సెన్సిటివ్ కేసులను గుర్తించి అవసరమైన వైద్యచికిత్స అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు.భవిష్యత్తులో జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా అప్రమత్తంగా ఉండాలని, క్రిటికల్ కేసులను గుర్తించి ప్రత్యేక వైద్య చికిత్స అందించాలని, గర్భిణీ స్త్రీలను క్షేత్ర స్థాయిలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఫాలో అప్ చేయాలని, రెగ్యులర్ గా మందులు వాడకం, పౌష్టికాహారం తీసుకోవడం వంటివి పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.గర్భిణీలకు ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయాలని, మొదటి, రెండవ త్రై మాసంలో వైద్య అధికారితో, మూడు, నాల్గవ త్రైమాసంలో పరీక్ష చెయ్యాలని అన్నారు. గుండె జబ్బు లాంటి వ్యాధులు ఉన్నట్టు అనుమానం వున్నచో సంబంధితనిపుణలచే పరీక్ష చెయ్యాలని అన్నారు. ఆశ లు, ఎ.ఎన్.ఎం. లు అన్ని గర్భిణీ స్త్రీలచే సమన్వయం చేసుకొని వారికి తోడుగా ప్రసూతి కేంద్రంకు వెళ్ళాలని, మాతృ మరణాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జెడ్. పి. సీ. ఇ. ఓ. కే.నరేందర్, డి.సి.హెచ్.ఎస్ డా. శ్రీధర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కృపా బాయి, డాక్టర్ వాణిశ్రీ, గైనకాలజిస్ట్ లు డాక్టర్ అరుణ, డాక్టర్ రమాదేవి, డాక్టర్ స్రవంతి, ప్రైవేటు గైనిక్ వైద్యులు డాక్టర్ విజయ,వివిధ వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సినీ నటుడు రామ్ చరణ్ జన్మదిన వేడుకలు

## పెద్దపల్లి చిరంజీవి యువత రక్తదాన శిబిరం



**పెద్దపల్లి,మార్చి 27(జనంసాక్షి) :** సినీ నటుడు కొనిదెల రామ్ చరణ్ జన్మదిన వేడుకలను చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల వెంకటేష్ ఆదేశాల మేరకు పెద్దపల్లి చిరంజీవి యువత ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు జిల్లా కేంద్రంలోని సంగీత థియేటర్ ఆవరణలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకకు ముఖ్య అతిదులుగా చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల విద్యాసాగర్ రావు,జిల్లా రక్తనేత్రదాన కన్వీనర్ సముద్రాల రాజ్ కుమార్ గౌడ్ లు హాజరై రామ్ చరణ్ జన్మదిన కేక్ ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ లో చిరంజీవి యువత ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి అభిమానులతో కలిసి వారు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు,రాజ్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ తన నటనా విశ్వరూపంతో తెలుగు సినిమా సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనుడు రామ్ చరణ్ అని కొనియాడారు.దేశ చరిత్రలో ఏ అగ్రహీరోలకు దక్కని గౌరవాన్ని రామ్ చరణ్ పొందారని అందుకు నిదర్శనం గ్లోబల్ స్టార్ అవార్డు తోపాటు ఆస్కార్ వేదికపై తన ప్రతిభను చాటిన నటుడుగా రామ్ చరణ్ నిలిచారని అన్నారు.విదేశీ ప్రజల మన్నలు పొందిన ఏకైక నటుడు రామ్ చరణ్ అని పేర్కొన్నారు.రాబోయే వారి చిత్రాలు అఖండ విజయం పొందాలని ఆకాంక్షించారు.పెద్దపల్లి జిల్లా మేగా అభిమానుల పక్షాన రామ్ చరణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .కార్యక్రమానంతరం రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు కొండేటి రాజయ్య,కొడపత్రి శ్రావణ్,గంగుల రాజు,పెర్క నీరజ్,అర్కుటి సతీష్,పొలవేని శ్రీశైలం,పాంపాటి శ్రీకాంత్,మల్లోజుల సంతోష్ తోపాటు చిరంజీవి యువత సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి కుంటలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో

## ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం



**పెద్దపల్లి,మార్చి 27(జనంసాక్షి) :** జూలపల్లి మండలం, కుమ్మరికుంట గ్రామంలో బుధవారం శ్రీ.శ్రీ.శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ చతుశు ర్దండాత్మక త్రిరాత్ర ఆలయ శిఖర ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆలయంలో సీతారామచంద్ర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో మాజీ జూలపల్లి సర్పంచుల ఫోరం అధ్యక్షులు ధారబోయిన నరసింహా యాదవ్,, ఎంపీటీసీ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఫ్యాన్సీ కంగన్ లేడీస్ ఎంపోరియం

## లో ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్,మార్చి 27(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పట్టణంలో బుధవారం నూతనంగా ఏర్పాటుచేసిన వినాయక ఫ్యాన్సీ కంగన్ లేడీస్ ఎంపోరియంను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీరాజమలు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, వేగోళం అబ్బయ్య గౌడ్, కుమార్, కిషోర్ తో పాటు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన “నల్ల మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి,మార్చి 27(జనంసాక్షి) :** జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో బుధవారం నూతనంగా నిర్మించిన శ్రీ.శ్రీ .శ్రీ. సీతా రామచంద్ర స్వామి దేవాల య విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి నిర్వా హకుల ఆహ్వానం మేరకు హాజరై ప్రత్యేక పూజలు చేసిన నల్ల ఫౌండేషన్ వ్యవస్థా పకులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి.వారితో పాటు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మద్యానికి, జల్సాలకు అలవాటు పడి

## కట్టుకున్న భార్యను హత్య చేసిన ఓ భర్త



**పెద్దపల్లి,మార్చి 27(జనంసాక్షి) :** తన అలవాట్లకు జల్సాలకు అడ్డుగా ఉందనే కారణంతో భార్యను కడతేర్చిన భర్తను బసంత్ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ బుధవారం వివరాలు వెల్లడించారు. ఎండపల్లి మండలం మారేడుపల్లికి చెందిన వ్యాళ్ళ పున్నంరెడ్డికి రజితతో కొన్నేళ్ళ క్రితం వివాహం జరిగింది. వివాహం జరిగిన నాటి నుండే భార్యాభర్తల మధ్య తగాదాలు జరుగుతుండేవి. ఈ క్రమంలో పలుమార్లు పెద్దల మధ్య పంచాయతీలు జరిగాయి. అయితే నెలనుండి మద్యం మానేసిన పున్నంరెడ్డి తిరిగి మొదలు పెట్టడంతో భార్య నిలదీసింది. దీంతో ఆవేశానికి గురైన పున్నంరెడ్డి చేతికి అందిన ఇనుప వస్తువుతో తలపై బాదడంతో రజిత అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు పున్నంరెడ్డిని ధర్మారం క్రాస్ రోడ్డు వద్ద అరెస్టు చేసినట్లు ఏసిపి వివరించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి సిఐ రాసూరి క్రిష్ణ, బసంత్ నగర్ ఎస్ఐ స్వామి పాల్గొన్నారు.